


# టిప్ టాప్



పినిశెట్టి శ్రీనివాసరావు

"ఏభైనం తిన్న రెండున్నర టిఫిన్ కి అర్ధరూపాయి టిప్పా? అంటే వన్ ఫిఫ్త్....అంటే ట్వంటీ పర్సెంట్ అన్న మాట. ఏ గజిటెడ్ ఆఫీసర్ కూడా మీ అంత లిబరల్‌గా మనీ ఖర్చుపెట్టడు తెలుసాండీ?"

"ఓహ్హో! మైడియర్ వైఫ్. ఎప్పుడూ యిచ్చేంగా టిప్పు? జన్మకో శివరాత్రి అని మా శ్రీకృష్ణ జన్మస్థానం లేదా మా ఆఫీసునుండి వెలుగుండగానె సాయంత్రం యింటికి చేరుకోవటం యెప్పుడో కాని వీలుపడదు. అల్లా యెప్పుడెనా వచ్చినా యిల్లా షాపింగుకు రావటం మరీ రేర్. అలా రేర్‌గా షాపింగ్‌కు బయలేరినప్పుడు ఇలా హోటల్‌కు వస్తాం. ఏదో మన సంతోషం కొద్దీ సర్వర్‌కి పావలా-అర్ధ టిప్పు ఇస్తాం. అయినా ప్రక్కన నువ్వున్నావని అర్ధ రూపాయి ఇచ్చాను కాని. నేనొక్కడినె అయితే పావలానే ఇచ్చేవాడ్ని. అయినా ఇంత చిన్న విషయానికి అంతగా పట్టించుకోవడం ఐ డోంట్ లైక్."

"హ్హు! అసలు మీకు డబ్బు విలువ తెలుస్తుంటేగా?"

"అవునవును. ఉద్యోగం చేసి డబ్బు సంపాదిస్తుంది నువ్వు కదూ పాపం."

"నేనలా అన్లేదే. ఉద్యోగం చేస్తుంది మీరే. మీరే సంపాదిస్తున్నారు. కానీ. మీరు తెచ్చిచ్చిన ఆ డబ్బును ఖర్చు పెటేదే నేను. అందుకే నాకు తెలుసు ధరలు రోజురోజుకూ ఎలా పెరిగిపోతున్నాయో? ప్రతి పైసాకి ఎంత విలువుందో."

"అబ్బబ్బ. హోమ్ మినిస్టర్‌గారూ ఇంక చాలించండి మీ సాధింపు. ఈసారి ఆ హోటల్‌కి వెళ్ళినప్పుడు. సర్వర్‌నడిగి ఇవ్వాళ మనం ఇచ్చిన టిప్పు అడిగి తీసుకుందాం. ఇంక మాట్లాడకుండా కూర్చో."

"మీకు నేనిలా ఎంతపోరినా తెలిసిరాదులెండి. ఇంకో నాలుగేళ్ళుపోతే ముగ్గురు పిల్లలు పుట్టుకొస్తే అప్పుడు తెలుస్తుంది డబ్బు విలువ. ఆ నలుగురూ ఆడపిల్లలే అయితే... అబ్బాయిగారిపని అప్పుడు తెలుస్తుంది. షేవింగుకూడా మానేసి సేవింగు మొదలుపెడ్తారు."

"స్టాప్....స్టాప్. ఒక్క సందేహం. నాకు నలుగురుపిల్లలు పుట్టాలంటే నీ కోపరేషన్ కూడా వుండాలికదా మరి."

"ఊ! చాల్లెండి. మరీ పోకిరీగా తయారవుతున్నారీమధ్య మీరు. అవతల రిక్షా వాడు వింటాడని కూడా లేకుండా.... సిగ్గు విడిచి మాటాడుతున్నారు."

"రిక్షా వాడికి మన భాష అర్థం అవ్వదులే మై స్వీట్. అయినా ఈ "పోరి"ని కట్టుకున్నాకేగా నేను "పోకిరీ"గా తయారయింది."

"ఊ!........"

రిక్షా ఇల్లు చేరింది. లత - మధులు రిక్షా దిగి చేతులో బట్టల ప్యాకెట్లతో లోపలికి నడిచారు.

* * *

"ఏమండీ! నా పట్టు చీర ప్యాకెట్ కనపట్టం లేదండీ."

"సరిగ్గా వెతుకు. కంగారుపడక. నిజమేనా? జోక్ చేస్తున్నావా?"

"అయ్యో రామ. నిజమేనండి. అంతా వెతికాను. రిక్షాలోకాని వదిలేశామేమోనని అనుమానంగా వుంది."

"లేదులేదు. రిక్షా దిగాక. డబ్బులిచ్చేముందు నేనే పరీక్షగా చూశాను. రిక్షాలో ఏం వదిలేయలేదు మనం."

"మరైతే హోటల్లోకానీ....?"

"అయ్యుండొచ్చు. పదండి నేను వెళ్తాస్తాను."

"నేనూ వస్తాను. మీరైతే సరిగ్గా అడగలేరు. దబాయించలేరు."

"సరే పద".

హోటల్ 'అప్సర' ముందు రిక్షా దిగి. గబగబా నడుచుకుంటూ 'కేష్ కౌంటర్' దగ్గరకు వెళ్లారు లత-మధులు.

ఇంతలో సర్వర్ పరుగెత్తుకుంటూ వచ్చి. "సార్ ఇందాక ప్యాకెట్ మర్చిపోయారని చెప్పానే అది వీరిదే. ఇచ్చెయండి సార్." అన్నాడు కేష్ కౌంటర్‌లో కూర్చున్న హోటల్ ప్రొప్రయిటర్ మనిషితో.

ప్యాకెట్ అందుకుని. "అన్ని హోటల్స్‌లో స్టాఫ్ మీవాళ్ళలా నిజాయితీగా వుంటే. కస్టమర్స్‌కు ఏ భయం వుండదు." అంటూ ఓ కాంప్లిమెంటరీ రిమార్క్ వదిలేసి బయటపడ్డారు లతా-మధులు.

ఆ తర్వాత రిక్షాలో ఇంటికివస్తూ—

"ఏవండీ. మీ సర్వర్ బుద్ధి నిజంగా 'టాప్' అనుకోండి. అందుకే మీరు చూడకుండా ఓ 'ఫైవ్' ఇచ్చానతనికి."

"అమ్మో రెండువందల ఏభై రూపాయల చీరకు- ఐదు రూపాయలే టిప్పు? అంటే ఎంత పర్సెంటంటావు?"

"దాన్ని టిప్పు అనరు. అతని నిజాయితీకి మెచ్చి...."

"ఓ అర్థమైంది 'టాప్' కదూ అంటారు."

లత, మధుతో జతకలిపి టిప్-టాప్‌గా నవ్వేసింది.

# కడుపు నిండని కథ



సి. హెచ్. మధు

శుక్రవారులో నేనా హోటల్‌కు వెళ్ళటం రెండవసారి

మూడు రూపాయిల మీల్స్ టికెట్ తీసుకొన్నాను. రెండు రూపాయల టికెట్ కూడా వుంది. కాని ఆ టికెట్‌కు పూరీలివ్వరు. నాకు పూరీలంటే యిష్టం.

మీల్స్ చెయటానికి కుర్చీపైన